క్లుప్తంగా

జాబ్‌మేళాను వినియోగించుకోండి

జనగామ రూరల్: ఈ నెల 26న పట్టణంలోని ఏకశిల ఐటీఐ కళాశాలలో నిర్వహించే జాబ్‌మేళాను వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.మల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌అండ్‌టీ , సీఎస్‌టీఐ ఆధ్వర్యంలో ట్రైనింగ్ కంప్రెస్‌మెంట్స్‌కు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐటీఐలో కార్పెంటర్, ప్లంబర్, ఇతర కోర్సుల్లో శిక్షణ ఉంటుందని వివరించారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు ఉన్న వారు అర్హులని వారికి 3 నెలలు శిక్షణ ఉంటుందని వెల్లడించారు. వారికి ఉచిత భోజనం, వసతితో పాటు ఖర్చులకు నెలకు రూ. 500 ఇస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

సేవలతోనే సంతృప్తి

రఘునాథపల్లి: సామాజిక సేవా కార్యక్రమాలతో నిజమైన సంతృప్తి లభిస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వ్యవస్థాపకుడు మర్కాల యాదిరెడ్డి అన్నారు. మంగళవారం లయన్ మారుజోడు రాజు జన్మదినోత్సవం పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని, ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలన్నారు. రఘునాథపల్లి లయన్స్ అందరికి స్ఫూర్తిగా నిలిచిందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో లయన్స జోన్ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్ గుప్తా, క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్, కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి రాజుగౌడ్, తాటి రవికుమార్, సురేష్, కర్ణాకర్, శ్రీనివాస్, రాజేందర్, త్రిసారెడ్డి, చింతకింది అశోక్ పాల్గొన్నారు.

వ్యాధి బారిన పడిన గొర్రెల మాంసాన్ని విక్రయించొద్దు

తరిగొప్పుల: వ్యాధిబారిన పడిన మేకలు, గొర్రెలు, కోళ్ల మాంసాన్ని విక్రయించరాదని, మాంసం షాపు నిర్వాహకులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సు కలిగి ఉండాలని మండల పశువైద్యాధికారిణి ప్రియాంక హెచ్చరించారు. మండల కేంద్రంలోని పలు చికెన్, మటన్ షాపులను పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మితో కలిసి ఆమె మంగళవారం తనిఖీ చేశారు. దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, షాపుల చుట్టూ పందులు, కుక్కలు సంచరించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఫ్రిజ్‌లో నిల్వచేసిన మాంసాన్ని విక్రయించరాదని తెలిపారు. ఆరోగ్యకరంగా ఉన్న వాటిని మాత్రం కోసి మాంసాన్ని విక్రయించాలన్నారు. ఆమె వెంట కారోబార్ జల్లి సిద్ధయ్య ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు కెంగర్ల రవి కూతురు రిషిత గుండెకు సంబంధించిన అనారోగ్యంతో బాధపడుతోంది. కాగా, మంగళవారం రిషిత చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ. లక్ష ఎల్‌ఓసీని నాయకుడు మూసిని రాజుగౌడ్ అందజేశారు. బొడ్డు బాల్‌నర్సయ్య, ఎనుగుల ప్రశాంత్, తుప్పతి అయిలయ్య ఉన్నారు.

నివాళి

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన మార్గం కృష్ణమూర్తి మంగవవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ గ్రామానికి వచ్చి కృష్ణమూర్తి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్, నాయకులు అబ్దుల్లా, అంజయ్య, సునీల్‌రెడ్డి, ఖలీం, యాకేష్‌యాదవ్, గుంటుక శ్రీకాంత్, బత్తుల వెంకన్న, శ్రీను, కనకయ్య, సైదులు, రమేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

అభ్యంతరాలుంటే తెలపండి

పాలకుర్తి: గూడూరు గ్రామంలో నిర్మాణం పూర్తయిన 70 డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. గత సంవత్సరం ఎంపికైన లబ్ధిదారులపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27వ తేదీ లోగా తెలపాలని ఆయన అన్నారు. అర్హులైన లబ్ధిదారులను ప్రకటిస్తామని తహసీల్దార్ తెలిపారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

చిల్పూరు: ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో చేర్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా ప్రమోటర్ నీల రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కండ్లకోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. బాలరాజు, రవీందర్, కుమార్, రమేష్, రఘు, రమేష్, రాజు, శ్రీనివాస్, రవికుమార్, నాగేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా భవానికి పూజలు



రఘునాథపల్లి: నైవేద్యం తీసుకెళ్తున్న రాంబాబు, తండావాసులు



చిల్పూరు: నైవేద్యం తీసుకెళ్తున్న మహిళలు

రఘునాథపల్లి: మండలంలోని మంగళిబండతండాలో పశు సంపద, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని తండావాసులు ఉమ్మడిగా ఘనంగా సీత్లా భవాని పండుగ జరుపుకున్నారు. మంగళవారం డప్పు చప్పుళ్లతో గిరిజన మహిళలు సాంప్రదాయ పద్ధతిలో నవధాన్యాలు నెత్తిన పెట్టుకొని తండాల సమీపంలోని పచ్చిక బీడులోకి వెళ్లారు. అక్కడ సీత్లా భవానీ మాతను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి నైవేద్యం సమర్పించారు. వర్షాలు భారీగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని దేవతలకు మొక్కుకున్నారు. ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, గ్రామ పెద్ద కొంకీస్ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో తండావాసులు గుగులోత్ రామచందర్, రాజు, తుకారాం మోహన్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాటోడీ వేడుక

చిల్పూరు: మండలంలోని గార్లగడ్డతండా గ్రామంలో గిరిజనులు పవిత్రంగా నిర్వహించుకునే సీత్లా భవాని పండగలో భాగంగా మంగళవారం దాటోడి (గొడ్లదాటుడు)ని ఘనంగా నిర్వహించారు. ఉదయం మహిళలు, యువతులు సీత్లా భవాని ఆలయానికి సాంప్రదాయ నృత్యాలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు. పండగ నిర్వహించుకునేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డి ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి



మాట్లాడుతున్న శేఖర్

జనగామ రూరల్: సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మెస్ చార్జీలు రూ.2,500లకు పెంచాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌ను ఆయన సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తేదీ వరకు అధ్యాయన యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. 15 నెలలుగా హాస్టల్ అద్దె చెల్లించలేదని, విద్యార్థులు అల్పాహారానికి కూడా నోచుకోవడం లేదని, పప్పు అన్నంతోనే సరిపెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, అశోక్, రోహిత్, గణేష్, సింహాద్రి, ప్రశాంత్, బాలు , బాలకృష్ణ, రణవీర్, శివమణి, రాకేష్ పాల్గొన్నారు.

ఎన్నిక



కుమార్‌గౌడ్

రఘునాథపల్లి: రఘునాథపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వై.కుమార్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికలో అధ్యక్షుడిగా కుమార్‌గౌడ్, చైర్మన్‌గా గంగిడి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు మినుముల వెంకట్‌రెడ్డి, కొడగాని మోహన్‌రావు, ఎండీ యాకుబ్, చీమలపాటి శ్రీనివాస్, కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా అడ్డూరి ఉప్పలయ్య, గాదె మహేందర్‌రెడ్డి, ఎండీ సర్వర్, తోటకూర మహేష్, చీమలపాటి రవీందర్‌జీ, సభ్యులుగా తోటకూరి అనిల్, రంగు రాజు, బండి కుమార్, నూనెముంతల యాకస్వామి, బిర్రు మదు, రంగు శ్రీనివాస్, ముప్పిడి సాంబ, పండుగ శ్రవణ్, భద్రయ్య, శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు.

పూర్వవిద్యార్థి ఔదార్యం

- విద్యార్థులకు రూ.2లక్షల స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ జెడ్పీఎస్‌ఎస్‌లో 1995–96 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థి సయ్యద్ ఇలియాస్‌అలీ తాను చదువుకున్న పాఠశాలలో ప్రస్తుత టెన్త్ విద్యార్థులకు తనవంతుగా రూ.2లక్షల విలువైన స్టడీమెటిరియల్ అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ మేరకు పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సయ్యద్ ఇలియాస్ అలీ స్పాన్సర్ చేసిన స్టడీమెటీరియల్‌ను పూర్వ విద్యార్థి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు వక్కల రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కొడ రాజేందర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి ఇలియాస్ అలీ తాను చదువుకున్న పాఠశాల కోసం, అందులో చదివే విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ అందించడం సర్వత్రా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్, మురళి, రుద్రమాదేవి, అనసూయ, శ్రీనివాస్, గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, సల్లావుద్దీన్, సువర్ణరాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



బచ్చన్నపేట: గ్రామాల్లో ఇళ్ల చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అన్నారు. మంగళవారం పలు గ్రామాల్లో డ్రై డేను నిర్వహించారు. వీధుల్లో తిరిగి కుండలు, డ్రమ్ముల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. కుండల్లో నీటిని పారబోయించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఈరవెన్నులో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పాలకుర్తి టౌన్: మండలంలోని ఈరవెన్ను గ్రామంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు మంగళవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శాగ నర్సయ్య, మధూకర్‌రెడ్డి, విష్ణుమూర్తి, సరితలను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరేందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని, ఎక్కడ ఉన్నా అంకితభావంతో పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కేదారేశ్వరి, భాగ్యలక్ష్మి, గోపాల్, ముషీర్‌ఖాన్, వంశీకృష్ణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సోమన్న, ఎల్లస్వామి, కుమార్ పాల్గొన్నారు.

విస్నూరులో..

ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని, బాధ్యతగా పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. మండలంలోని విస్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిర్త యాకయ్య, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ బేజాడి సుమలత సంపత్, విద్యాశాఖ మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం'

కొడకండ్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం చేస్తుందని ఆశించిన ప్రజలకు మోదీ ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని, తెలంగాణపై వివక్ష చూపారన్నారు. బీజేపీ తీరును ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

సన్మానం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎస్సైగా విధుల్లో చేరిన ఊర సృజన్‌కుమార్‌ను రాజకీయ పార్టీలతోపాటు కార్మిక సంఘాలు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉప్పల సురేష్‌బాబు, ఉప్పుల సందీప్ కుమార్, చింత కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

'భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి'

దేవరుప్పుల: ప్రజాప్రయోజనార్థం సాగునీటి కాల్వల కోసం కేటాయించిన భూములను కబ్జాచేసిన వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కామారెడ్డిగూడెం శివారులో రాంమోహన్‌రావు వ్యవసాయ భూమిలో కెనాల్‌కు సంబంధించి భూమి దురాక్రమణకు గురైందన్న విషయమై ఐబీ ఏఈ విద్యాసాగర్‌కు చూపించి శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, ఇనుముల నాగరాజు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

పాలకుర్తి టౌన్: జూన్ 28వ తేదీ నుంచి ధరణిలో భూములు రిజిస్ట్రేషన్ చేసుకొని పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు ఆగస్టు 5వ తేదీ వరకు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ పాలకుర్తి డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీరా పరశురాం నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడారు. ఏఈఓలు రాధిక, వెంకటేష్, సంధ్య, శ్రావణి, సరితకుమారి, లక్ష్మీప్రవలిక, కీర్తి ఉన్నారు.

ఎంపీ 'చామల' జన్మదిన వేడుకలు



జనగామ: ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నర్మెట/తరిగొప్పుల/బచ్చన్నపేట: భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు తినిపించి బాణసంచా పేల్చారు. ఆయా కార్యక్రమాల్లో రాజబోయిన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, చంద్రమౌళి, వగలబోయి యాదగిరి, పండుగ కనుకయ్య, అర్జుల మధుసూధన్‌రెడ్డి, అర్జుల సుధాకర్‌రెడ్డి, నూకల బాల్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, మాసపేట రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్కారం

జనగామ: భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని మంగళవారం ఢిల్లీలో మాజీ మున్సిపల్, మార్కెట్ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచరాములు మర్యాదపూర్వకంగా కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలి

- డీఏఓ వినోద్‌కుమార్



ఘన్‌పూర్ డీసీసీబీ బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న డీఏఓ వినోద్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం అందించిన రుణమాఫీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్.వెంకన్న అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా డీఏఓ, ఆర్డీఓ ఘన్‌పూర్‌లోని కోఆపరేటివ్ బ్యాంక్, శివునిపల్లి ఎస్‌బీఐలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడారు. ఆయా బ్యాంకుల పరిధిలో ఏయే గ్రామాలున్నాయి, ఎంతమంది రైతులకు రుణం మాఫీ అయింది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏఓ చంద్రన్‌కుమార్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, ఘన్‌పూర్ కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ మహబూబీ, సీఈఓ మస్తంఅలీ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లకు అన్నదాతలు సహకరించాలి

దేవరుప్పుల: రాష్ట్ర ప్రభుత్వం చేసిన పంట రుణమాఫీ ప్రక్రియ సజావుగా కొనసాగాలంటే అన్నదాతలు బ్యాంకర్లకు సహకరించాలని జనగామ ఆర్డీఓ కొమురయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు సింగరాజుపల్లిలో యూబీఐ, ఏపీజీవీబీ బ్యాంకులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకుల్లో ఉన్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం తొలుత రూ.లక్ష లోపు రుణమాఫీ చేసిందని, మిగితా లక్ష చేసేంత వరకూ రుణమాఫీ ప్రక్రియ చర్యలు తీసుకుంటారన్నారు. మిగితా వర్గాల ఆర్థిక లావాదేవీలకు ఇబ్బందులు కలుగకుండా రైతులు సహకరించాలన్నారు. తహసీల్దార్ హుస్సేన్, ఏఓ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ రాజు, ఏఈఓలు సాగర్, భాస్కర్, బ్యాంకుల మేనేజర్లు కె శ్రీనివాస్, తరుణ్ సక్సేనా పాల్గొన్నారు.

ఏపీజీవీబీ బ్యాంకును సందర్శించిన ఆర్డీఓ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకును స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న.. తహసీల్దార్ ఆంజనేయులుతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల పంట రుణాలు మాఫీపై బ్యాంకు సిబ్బందితో మాట్లాడారు. ఆర్‌ఐ అనిల్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బంది సమస్యలు పరిష్కరించండి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జనగామ: జనగామ మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ జనగామ శానిటేషన్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మల్లిగారి రాజు ఆధ్వర్యంలో మంగళవారం చైర్‌పర్సన్ పోకల జమున, కమిషనర్ వెంకటేశ్వర్లతో పాటు సభ్యులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎఫ్, ఈఎస్‌ఐతో పాటు చీపుర్లు, దుస్తులు, రేయిన్ కోట్లు, బూట్లు, సబ్బులు, నూనె, గ్లౌజులు, శానిటైజర్లు, తదితర వాటిని సమకూర్చాలన్నారు. 60 మందికి ఈఎస్‌ఐ కార్డులు లేవన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తితే ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఆయన వెంట అధ్యక్షులు గంధమాల మల్లేష్, కార్యదర్శి టి.ప్ర సాద్ ఉన్నారు.

దొడ్డి కొమురయ్య చరిత్రతో సినిమా



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం

జనగామ: ఈ ప్రాంత ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా నిర్మిస్తున్నట్లు పట్టణ కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు, సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దె మల్లేశం, 21వ వార్డు కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో దర్శకుడు సేనాపతి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా కో చైర్మన్‌గా దిగోజు నరసింహచారి, జిల్లా కన్వీనర్‌గా రాపోతుల యాదగిరి(గిరి), జిల్లా కో కన్వీనర్‌గా నిడికొండ రాములు, కమిటీ సభ్యులుగా మైలారం వెంకటేశంను ఎన్నుకున్నారు. జాయ మల్లేష్, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి సోమేష్, శ్రీశైలం, ఉపేందర్, మధుసూదన్, వైకుంఠం, శీను, శ్రీను, మంగ బాలరాజు, మంగ రామకృష్ణ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పోరాటాలు



మాట్లాడుతున్న సాయన్న

తరిగొప్పుల: ప్రజా సమస్యల పరిష్కారానికే ఎర్రజెండా పోరాటాలు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నీల కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది సాయన్న మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళంపెల్లి జనార్ధన్, రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, నాయకులు పాండ్యాల అంజయ్య, బూస నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

దుర్గామాత, ఎల్లమ్మతల్లికి పూజలు



పూజలో పాల్గొన్న కుమార్‌గౌడ్, మల్లేశ్ తదితరులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని విజయదుర్గామాత, ఎల్లమ్మతల్లికి మండల టూర్స్ అండ్ ట్రావెల్స్ యజమానులు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వై.కుమార్‌గౌడ్, లీగల్ అడ్వైజర్ కొయ్యడ మల్లేశ్, అధ్యక్షుడు పెంతల సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేసు కుమార్, మారేడు వీరస్వామి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల పునరుద్ధరణ

- సమస్యల పరిష్కారానికి గ్రామస్తుల చేయూత



పాఠశాల మరమ్మతు కోసం నోడల్ అధికారికి నగదు అందజేస్తున్న గ్రామ పెద్దలు

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక గత ఏడాది మూత బడిన సర్కార్ బడిని ప్రభుత్వ ఆదేశాలతో ఇటీవల మళ్లీ తెరుచుకుంది. 15 మంది విద్యార్థులు చేరడంతో పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామస్తులు ముందుకు వచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల నోడల్ అధికారి పాఠశాలకు ఇద్దరు టీచర్లను డిప్యూటేషన్‌పై కేటాయించారు. మంగళవారం నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి పాఠశాల సమస్యలపై గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి పాఠశాలకు కరెంట్ పునరుద్ధరించారు. రాపోలు రామ్మూర్తి కుమారులు నవీన్, పృథ్వీ పాఠశాల విద్యార్థులందరికి నోటుబుక్స్ అందజేశారు. పాఠశాల మరమ్మతు పనుల కోసం అయిత జయరాములు రూ.5 వేలు, పకిడ ఎల్లాజీ రూ.5 వేలు, తుమ్మ విజయమేరి రూ.10 వేల విలువగల విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన గ్రామస్తులను నోడల్ అధికారి అభినందించారు.

'అసత్య ప్రచారాలు నమ్మొద్దు'

చిల్పూరు: ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ. 2లక్షల రుణమాఫీ రాజకీయాలకు అతీతంగా రైతులందరికీ వర్తిస్తుందని, ఈ విషయంలో ఎవరి అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు అన్నారు. మండలంలోని పల్లగుట్ట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం రూ. లక్ష లోపు రుణమాఫీ పొందిన రైతుల వివరాలను ప్రకటించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాపు నాయక్, ఆనందం, దారం కుమార్, రామస్వామి, యాదగిరి, జంపయ్య, లక్ష్మీనారాయణ, వెంకటనర్సు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విధేయులను బలపర్చాలి

దేవరుప్పుల: గత ప్రభుత్వ హయాంలో అనేక అణిచివేతలకు గురైనప్పటికీ పార్టీ విధేయులుగా పనిచేసిన యువతకు జరుగబోయే యూత్ కాంగ్రెస్ కమిటీల్లో బలపర్చాలని ఓయూ జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మొదటి దశ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ముగిసిందన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత



గుంతను పూడ్చి వేయిస్తున్న ఎస్సై రాజు, సిబ్బంది

లింగాలఘణపురం: శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా సామాజిక సేవలో భాగంగా ఎస్సై చింత రాజు, పోలీసు సిబ్బంది మండలంలో ఇటీవల వర్షాలకు రోడ్లపై పడిన గుంతలు పూడ్చి వేయించారు. ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండా, ప్రమాదాలు జరుగకుండా గుంతలమయమైన రోడ్లలో మరమ్మతులు చేశారు. నెల్లుట్ల బైపాస్ వడ్డెర కాలనీ సర్వీసు రోడ్డు, నెల్లుట్లలో బేకరీ, లింగాలఘణపురం దుర్గమ్మ గుడి వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలను సిమెంట్, కంకరతో వేసి మరమ్మతు చేయించారు.

జయప్రదం చేయండి

పాలకుర్తి టౌన్: భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హనుమకొండలోని పీఆర్‌రెడ్డి భవన్‌లో బుధవారం మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.